మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
శనివారం
12 సెప్టెంబర్ 2026
పేజీలు : 6
@mvaartanews
www.mivaartanews.com

# యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ పిలుపు.







**- జిల్లాలోని బ్యాంకు ఉద్యోగుల సమ్మె.**

**ఖమ్మం సెప్టెంబర్ 11 మీ వార్త ప్రతినిధి:** దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో పనిచేస్తున్న సుమారు 8 లక్షల మంది ఉద్యోగులు, అధికారులు గురువారం ఒకరోజు సమ్మె చేపట్టారు. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ పిలుపు మేరకు ఈ సమ్మె జరిగింది. ఇందులో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రంలోని పొట్ల వెంకటాలయ ప్రాంతంలో బ్యాంకు ఉద్యోగులు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. దీంతో జిల్లా వ్యాప్తంగా బ్యాంకింగ్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి, ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బ్యాంకు ఉద్యోగుల ప్రధాన డిమాండ్ 5 రోజుల పని వారాన్ని వెంటనే అమలు చేయాలనేది. ఇప్పటికే బ్యాంకు యాజమాన్యాలు, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ దీనికి అంగీకరించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతి రావడం లేదని యూనియన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్ని ప్రభుత్వ రంగాల్లో శనివారం, ఆదివారం సెలవులు ఉండగా, బ్యాంకు ఉద్యోగులకు మాత్రమే నెలలో రెండు శనివారాలు మాత్రమే సెలవు ఉండటం అన్యాయమని వాదిస్తున్నారు. వారి రెండవ ప్రధాన డిమాండ్ కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన పిఎల్ఐ స్కీమ్ ను ఉపసంహరించు కోవాలని. ఈ స్కీమ్ లో తీవ్ర వివక్ష ఉందని, ఇది ఉద్యోగుల మధ్య చీలిక తెచ్చే విధంగా ఉందని ఆరోపిస్తున్నారు. పిఎల్ఐ స్కీమ్ ను రూపొందించే ముందు యూనియన్లతో ఎలాంటి చర్చలు జరపలేదని, ఇది ద్వైపాక్షిక ఒప్పందాలకు విరుద్ధమని ఉఫబు యుఎఫ్బియు నాయకులు స్పష్టం చేశారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పట్టించుకోకపోతే తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ఒకరోజు సమ్మె కేవలం హెచ్చరిక మాత్రమేనని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే సెప్టెంబర్ 28, 29, 30 తేదీలలో మూడు రోజుల నిరవధిక సమ్మెకు, అక్టోబర్ 26 నుండి పూర్తిస్థాయి నిరవధిక సమ్మెకు దిగుతామని ప్రకటించారు. ఈ సమ్మెలో ఈ సమ్మెలో ఏఐబిఈఏ, ఎఐబిఓసి,ఎన్సిబిఈ, ఎఐబిఓఎ, బిఈఎఫ్ఐ, ఐఎన్ బిఈఎఫ్, ఐయన్బిఓసి అనే ఏడు యూనియన్లు ఐక్యంగా పాల్గొన్నాయి.

# మరణం పొంచి ఉంది జాగ్రత్తా ఓ మానవుడా జీవిత మర్మాన్ని తెలుసుకో.

**- షేఖ్ అబ్దుల్ బాసిత్. జమాతే ఇస్లామీ హింద్ సభ్యులు.**





**కొత్తగూడెం సెప్టెంబర్ 11 మీ వార్త ఆర్ సి:** మన ఈ జీవితం శాశ్వతం కాదు. మనసంతా ఏదో ఒక రోజు మరణించి మట్టి పాలు కావాల్సిందే. ఇక్కడ మనం చేసుకున్న మంచే మన వెంట వస్తుంది అని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు.
పవిత్ర శుక్రవారం సందర్భంగా నేడు మేదర బస్తి, గణేష్ టెంపుల్ పరిధిలో కల "మస్జిద్ ఏ వహీద్" జరిగిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ, మనిషి మరణానంతరం ఇక్కడ చేసిన ప్రతి పనికి సమాధానం చెప్పుకోవాలి అన్న నిజాన్ని మరచి జీవిస్తున్నారు అని ఫలితం గా సమాజం లో మంచి మానవతా విలువలు లేకుండా పోతున్నాయి అని ఆవేదన వ్యక్తంచేశారు.
వచ్చిన నాడు తెచ్చింది ఏమి లేదని పోయేనాడు పట్టుకుని పోయేది లేదని తెలిసినా, అధర్మాలకు, అన్యాయాలకు, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు అని అన్నారు. జాగ్రత్త ఇక్కడ చేసిన ప్రతి పనికి ఫలితం అనుభవించక తప్పదు అని ఇస్లాం బోధిస్తుంది. మంచి మానవతా విలువలు కలిగిన జీవించాలి అని ఇతరులకు మంచి చేయకపోయినా ఫర్వాలేదు కానీ చెడు చేయరాదని ప్రవక్త ముహమ్మద్ (స) తెలిపారు అని అన్నారు. ఇటీవలే అకస్మాత్తుగా వచ్చిన వరదలు, ప్రమాదాలు మనకు మన నిజ జీవిత మర్మాన్ని గుర్తు చేస్తున్నాయని అన్నారు. క్షణికమైన ఈ మాయా జీవితాన్ని గుర్తించి ప్రతి నిమిషం మంచి వారిగా జీవించాలని ఖురాన్ లో అల్లాహ్ సెలవిచ్చాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్, జమాతే ఇస్లామి హింద్ పట్టణ అధ్యక్షుడు ఫారూఖ్ యజ్దాని. యాకూబ్. తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తితో భూమి హక్కులు పరిరక్షణ రైతు ఉద్యమం.

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ.**





**కామేపల్లి సెప్టెంబర్ 11 మీ వార్త ప్రతినిధి:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరవనిత చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తితో భూమి హక్కులు పరిరక్షణ కోసం రైతు ఉద్యమం ముందుకు సాగుతుంది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ఉపాధ్యక్షులు,దుగ్గి కృష్ణ అన్నారు. శుక్రవారం కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి, టేకులతండా గ్రామాల్లో జరిగిన రైతు సభలో బొంతు రాంబాబు, దుగ్గి కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాట కాలంలో తాను సాగు చేసిన పంట పై హక్కు కోసం వీరనారి చిట్యాల ఐలమ్మ విసునూరు దేశ్ ముఖ్ కి వ్యతిరేకంగా పోరాటం చేసి భూమి హక్కులు సాధించిన చరిత్ర కు బీజం వేసింది అన్నారు.ఐలమ్మ పోరాట స్ఫూర్తితో నేడు భూమి హక్కులు పరిరక్షణ కోసం రైతులు ఉద్యమం చేయాల్సిన అవసరం వచ్చింది అన్నారు. ప్రభుత్వం చేసిన చట్టాలను ప్రభుత్వం సక్రమం గా అమలు చేయకుండా రైతులకు నష్టం చేస్తే సహించేది లేదని అన్నారు. సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం అందించాలి అని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్స్ ఎరువులు యాప్ మూలం గా రైతులకు సకాలంలో ఎరువులు అందడం లేదని అన్నారు.ఎరువుల యాప్ రద్దు చేసి పాత పద్ధతి లో ఎరువులు విక్రయం చేయాలని డిమాండ్ చేశారు. ఎరువులు యాప్ సెకన్లలో స్టాక్ అయిపోయునట్లు చూపుతుంది అన్నారు. సమస్యలు పరిష్కారం కోసం రైతాంగం సంఘటిత శక్తి గా పోరాటం లో కలిసి రావాలని కోరారు.సామా రాంరెడ్డి, ఆర్ గోపిరెడ్డి, అంబటి శ్రీనివాసరెడ్డి, టేకుల తండా సర్పంచ్ రెడ్డి, భూక్యా రమేష్, సింగం వెంకన్న,మేడా నాగేశ్వరరావు,సంగారెడ్డి, సూరపాక కళావతి, దుగ్గి నాగేంద్రబాబు, నాగళ్ళ బాబు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాని కిమంత్రి జూపల్లి చే 30 లక్షల చెక్కు అందజేత.




**కారేపల్లి సెప్టెంబర్ 11 మీ వార్త ప్రతినిధి:** సింగరేణి మండలం తండా గ్రామానికి చెందిన ఎస్ బి ఓ నవీన్ ఇటీవల విద్యుత్ తీగల షాకుకు గురై మృతిచెందగా బాధిత కుటుంబానికి చెందిన నవీన్ సతీమణి ప్రమీలకు రాష్ట్ర ఎక్సైజ్ పురావస్తు శాఖ మంత్రి అటవీ అధికారులు 30 లక్షల రూపాయలు చొప్పున శుక్రవారం అందజేశారు అటవీ శాఖ అమరుల దినోత్సవం సందర్భంగా. హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, పాల్గొన్న కార్యక్రమంలో అందజేశారు. సింగరేణి మండలం వెంకటియా తండా గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ దేవుల నాయక్ కుమారుడైన బానోతు నవీన్ ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం లో విధులు నిర్వహిస్తుండగా, వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలకు తగిలి మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో సింగరేణి మండలానికి చెందిన మంగళం కంపెనీ జనరల్ మేనేజర్ రాజేందర్, అడ్డగోడ ఐలయ్య యాదవ్, అడపా పుల్లారావు, సుధాకర్ తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ ప్రవేశాల గడువు సెప్టెంబర్ 30 వరకు పొడిగింపు.



**సత్తుపల్లి సెప్టెంబర్ 11 మీ వార్త అర్ సి:** జెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో నిర్వహించబడుతున్న అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ నందు 2026-27 విద్యా సంవత్సరానికి గాను బీఏ, బీకాం, బీఎస్సీ ప్రవేశాల నిమిత్తం గడువు తేదీని సెప్టెంబర్ 30 వరకు పొడిగించడం జరిగిందని కోఆర్డినేటర్ డా. చీపు పూర్ణచంద్రరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. డిగ్రీలో అడ్మిషన్ పొందుటకు ఇంటర్, పాలిటెక్నిక్, ఐటిఐ, ఓపెన్ ఇంటర్,డిప్లొమా పాసైన విద్యార్థులు అర్హులని ఆయన అన్నారు.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో చదవాలనుకునే ఎస్.టి కోయ, చెంచు, గోండు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్ విద్యార్థులకు ఉచిత డిగ్రీ విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. రెగ్యులర్ డిగ్రీ చేయలేనివారు ముఖ్యంగా ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు చేసేవారు, గృహిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దూరవిద్యలో పొందిన డిగ్రీకి రెగ్యులర్ విద్యలో పొందిన డిగ్రీతో సమానమైన అవకాశాలు ఉంటాయని వివరించారు. డిగ్రీ రెండవ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ట్యూషన్ ఫీజు సెప్టెంబర్ 30 లోపు చెల్లించాలని తెలిపారు.మరిన్ని వివరాలకు 9491881910, 8187837058 నంబర్లను సంప్రదించాలని అన్నారు.

# కామేపల్లి మండలం లో 305 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి.

**- హౌసింగ్ ఏఈ షేక్ అబ్దుల్ అక్రమ్.**



**కామేపల్లి సెప్టెంబర్ 11 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం లోని 24 గ్రామ పంచాయతీల్లో 603 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని మండల హౌసింగ్ ఏఈ షేక్ అబ్దుల్ అక్రమ్ శుక్రవారం తెలిపారు.వా టిలో ఇప్పటివరకు 305 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని వెల్లడించారు. 69 ఇళ్లు ప్రారంభించాల్సి ఉండగా, 20 కు మార్కౌట్ ఇచ్చామని, 100 బేస్మెంట్, 47 వాలింగ్, 122 స్లాబ్ స్థాయిలో ఉన్నాయని తెలిపారు. పొన్నెకల్లు పైలట్ గ్రామంలో 60 ఇళ్లు మంజూరు కావడంతో వాటిని నిర్మించినట్లు అక్రమ్ తెలిపారు.

# పింజరమడుగులో పశువైద్య శిబిరం విజయవంతం.



**కామేపల్లి సెప్టెంబర్ 11 మీ వార్త ప్రతినిధి:** పశువుల ఆరోగ్య పరిరక్షణ, సంతానోత్పత్తి మెరుగుదల లక్ష్యంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామం లో ప్రత్యేక పశువైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా కామేపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ జి.నాగులు మాట్లాడుతూ పశువుల్లో గర్భకోశ వ్యాధులను తొలిదశలోనే గుర్తించి చికిత్స అందించడం ద్వారా సంతానోత్పత్తి సామర్థ్యాన్ని పెంచవచ్చన్నారు. పశువులకు సమతుల్య పోషకాహారం తో పాటు ఖనిజ లవణాలు అందించాలని సూచించారు. ఎద లక్షణాలను సకాలంలో గుర్తించి సరైన సమయంలో కృత్రిమ గర్భధారణ చేయించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. అలాగే సెక్స్ సార్టెడ్ సీమెన్ వినియోగంతో ఆడ దూడల జనన అవకాశాలను పెంచుకోవచ్చని రైతులకు అవగాహన కల్పించారు.
ఈ శిబిరాన్ని ఖమ్మం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి డాక్టర్ కిషోర్ సందర్శించి పశువైద్య సేవలను పరిశీలించారు.రైతులకు అందుతున్న సేవలు, సంతానోత్పత్తి కార్యక్రమాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ డాక్టర్లు, గోపాలమిత్ర సూపర్వైజర్ వెంకటేష్, వీఎల్ఓ వెంకటేశ్వర్లు, గోపాల మిత్రులు ధర్మ, నాగు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నీటి కుంటలతో సాగు లాభసాటి.

**- ఎంపీడీవో ధరావత్ సోంలాల్.**



**కామేపల్లి సెప్టెంబర్ 11 మీ వార్త ప్రతినిధి:** వ్యవసాయం లో వర్షపు నీటిని సంరక్షించి, సాగును లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం జలసిరి పథకం ద్వారా అందిస్తున్న నీటికుంటలు (ఫామ్ పాండ్) రైతులకు ఎంతో ఉపయోగకరమని కామేపల్లి ఎంపీడీవో ధరావత్ సోంలాల్ అన్నారు.ఈ మేరకు రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఉపాధి హామీ పని కూలీలకు పనిదినాలు కల్పిస్తూ.. ఏర్పాటు చేస్తున్న నీటి కుంటల పథకానికి ఐదు ఎకరాలలోపు రైతులు అర్హులని, ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఏ వో బి.తారా దేవి, పి ఆర్ ఏ ఈ వేములపల్లి కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాటస్ఫూర్తి ఆదర్శనీయం.

- ఐద్వా సత్తుపల్లి డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి కార్యక్రమం.



**సత్తుపల్లి సెప్టెంబర్ 11 మీ వార్త అర్ సి:** తెలంగాణ వీరవనిత, సాయుధ పోరాట యోధురాలు చాకలి చిట్యాల ఐలమ్మ 41వర్ధంతి కార్యక్రమాన్ని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) సత్తుపల్లి డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లిలోని ఐలమ్మ విగ్రహానికి ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి పూలమాల వేసి ఘని నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాచర్ల భారతి మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు, దొరల పెత్తందారీ విధానాలకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం యావత్ తెలంగాణ మహిళా లోకానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆనాడు దొరల ఆధిపత్యాన్ని ధైర్యంగా ఎదిరించిన ఐలమ్మ పోరాట స్ఫూర్తితో నేడు సమాజంలో మహిళలపై పెరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, హింస, అత్యాచారాలకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఐద్వా సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఐద్వా మహిళా హక్కుల కోసం, సమాన పనికి సమాన వేతనం కోసం, మద్యం మహమ్మారి నిర్మూలన కోసం నిరంతరం పోరాడుతోందన్నారు. ప్రతి మహిళ ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం జాజిరి జ్యోతి ఆధ్వర్యంలో ఐద్వా సత్తుపల్లి డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు. రాబోయే కాలంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చేపట్టాల్సిన కార్యాచరణ, ఉద్యమ కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర నాయకురాలు శీలం పకీరమ్మ, మిట్టపల్లి నాగమణి, రాణి, రుద్రమ భూలక్ష్మి, తిరుమల సరోజినీ, నాయుడు హేమలత, తన్నీరు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి.

- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు: భద్రాచలం డీఎస్పీ అరుణ్‌కుమార్.





**చర్ల సెప్టెంబర్ 11 మీ వార్త ప్రతినిధి:** రౌడీ షీటర్లు ఇకపై ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా సత్ప్రవర్తనతో జీవించాలని భద్రాచలం డీఎస్పీ అరుణ్‌కుమార్ సూచించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐపీఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం చర్ల పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లను పిలిపించి వారి ప్రస్తుత కార్యకలాపాలు, ప్రవర్తన తదితర వివరాలను డీఎస్పీ అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చట్టాలను గౌరవిస్తూ కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జీవించాలని, సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీసు సిబ్బందితో డీఎస్పీ మాట్లాడుతూ రౌడీ షీటర్ల కదలికలు, కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చర్ల సీఐ రాజు వర్మ, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ్, చర్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ.

- పేదలకు అండగా ప్రజలకు తోడుగా కాంగ్రెస్ నేత గుడిపూడి.



**కారేపల్లి సెప్టెంబర్ 11 మీ వార్త ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన నిరుపేద కుటుంబాలకు అండగా ప్రజలకు తోడుగా కాంగ్రెస్ ప్రజా పాలన ప్రజా పాలన ప్రభుత్వం పని చేస్తుంద సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు అన్నారు. మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన రాచబండ లింగమ్మ తల్లి పచ్చిపాల చుక్కమ్మ ఇటీవల అనారోగ్యం మృతి చెందారు.స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు, 50 కేజీల బియ్యాన్ని కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు శు క్రవారం కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా తిరుమల రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల మదిలో చిరస్థాయిగా నిలుస్తుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేద ప్రజలకు అండగా పనిచేస్తుందన్నారు ఆపదలో ఉన్న కుటుంబాలకు చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి బాధ్యతఅని తెలిపారు. కష్టకాలంలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచి, వారికి తన వంతు సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ బియ్యాన్ని అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉరిసికాయపల్లి గ్రామ సర్పంచ్ గుగులోతు వరలక్ష్మి, వార్డు సభ్యురాలు ధరంసోత్ అరుణ, కాంగ్రెస్ నాయకులు షేక్ హాజిమియా, వొరికొర్ల వీరభద్రం, గుగులోతు రాజు, రెడ్డబోయిన జగ్గయ్య, బోడ సెత్రాం నాయక్, గుంపిడి నాగేశ్వరరావు, రెడ్డబోయిన శ్రీనివాస్, ముడుగుల వెంకటేశ్వర్లు, లకావత్ గోపీ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం.



**భద్రాచలం సెప్టెంబర్ 11 మన మీ వార్త:** భద్రాచలంలోని పాత ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా ఉన్న ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో వరంగల్ శరత్ మాక్సివిజన్ కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కంటి పరీక్షలలో క్యాట రాక్టు కలిగినటువంటి వారిని ఈరోజు మధ్యాహ్నం రెండున్నర గంటలకు కంటి ఆసుపత్రి వారిచే వారి సొంత వాహనంలో తీసుకువెళ్లారు. వారికి ఆపరేషన్లు నిర్వహించి తిరిగి మన భద్రాచలంలో ని ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద దించుతారు. ఈ కార్యక్రమం అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్, గౌరవాధ్యక్షులు చంద్ర సుబ్బయ్య చౌదరి, మాదిరెడ్డి రామ్మోహనరావు. ఉపాధ్యక్షులు ఎస్ రాజబాబు,ు శివప్రసాద్, మురళీ కృష్ణ. సూరి శెట్టి కృష్ణ, బన్సీలాల్, శ్యామ్ సుందర్ రావు, నాళం సత్యనారాయణ పాల్గొన్నారు. శరత్ మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులు శ్రీ జీవన్ గారు కుమారి డి నాగలక్ష్మి పాల్గొని పరీక్షలు నిర్వహించారు.

# చాకలి ఐలమ్మ పోరాటస్ఫూర్తి ఆదర్శనీయం.

- ఐద్వా సత్తుపల్లి డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి కార్యక్రమం.



**సత్తుపల్లి సెప్టెంబర్ 11 మీ వార్త అర్ సి:** తెలంగాణ వీరవనిత, సాయుధ పోరాట యోధురాలు చాకలి చిట్యాల ఐలమ్మ 41వర్ధంతి కార్యక్రమాన్ని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) సత్తుపల్లి డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లిలోని ఐలమ్మ విగ్రహానికి ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి పూలమాల వేసి ఘని నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాచర్ల భారతి మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు, దొరల పెత్తందారీ విధానాలకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం యావత్ తెలంగాణ మహిళా లోకానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆనాడు దొరల ఆధిపత్యాన్ని ధైర్యంగా ఎదిరించిన ఐలమ్మ పోరాట స్ఫూర్తితో నేడు సమాజంలో మహిళలపై పెరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, హింస, అత్యాచారాలకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఐద్వా సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఐద్వా మహిళా హక్కుల కోసం, సమాన పనికి సమాన వేతనం కోసం, మద్యం మహమ్మారి నిర్మూలన కోసం నిరంతరం పోరాడుతోందన్నారు. ప్రతి మహిళ ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం జాజిరి జ్యోతి ఆధ్వర్యంలో ఐద్వా సత్తుపల్లి డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు. రాబోయే కాలంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చేపట్టాల్సిన కార్యాచరణ, ఉద్యమ కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర నాయకురాలు శీలం పకీరమ్మ, మిట్టపల్లి నాగమణి, రాణి, రుద్రమ భూలక్ష్మి, తిరుమల సరోజినీ, నాయుడు హేమలత, తన్నీరు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి.





- మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి.
- డీజేలకు అనుమతి లేదు.. నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.
- ముందస్తు జాగ్రత్తలపై నిర్వాహకులకు అవగాహన.

ఏసీపీ వసుంధరా యాదవ్.

**సత్తుపల్లి సెప్టెంబరు 11 మీ వార్త అర్ సి:** గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కల్లూరు ఏసీపీ వసుంధరా యాదవ్ సూచించారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీసు శాఖకు పూర్తిగా సహకరించాలని కోరారు. శుక్రవారం సత్తుపల్లిలోని ఏసీపీ కార్యాలయంలో గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ అవగాహన పోస్టర్లు, పాయింట్ బుక్స్‌ను నిర్వాహకులకు అందజేశారు. మండపాల ఏర్పాటు, విగ్రహ ప్రతిష్ఠాపన, పూజా కార్యక్రమాలు, ఊరేగింపు, నిమజ్జనం తదితర కార్యక్రమాలను ముందస్తు ప్రణాళికతో నిర్వహించాలని ఏసీపీ సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసు శాఖ పోర్టల్ లో రిజిస్టర్ చేసుకుని మండపాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. నిర్వాహకుల పేర్లు, ఫోన్ నంబర్లు నమోదు చేయాలని సూచించారు. ప్రైవేటు స్థలంలో మండపం ఏర్పాటు చేస్తే స్థల యజమాని నుంచి ఎలాంటి అభ్యంతరం లేదనే ధ్రువీకరణ పత్రం పొందాలని చెప్పారు. రహదారులు, ప్రధాన రహదారులు, అధిక ట్రాఫిక్ ఉండే ప్రాంతాలు, వివాదాస్పద స్థలాల్లో మండపాలను ఏర్పాటు చేయరాదన్నారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతోపాటు విద్యుత్ కనెక్షన్లు, వైరింగ్‌ను నిపుణులతో తనిఖీ చేయించుకోవాలని ఏసీపీ సూచించారు. షార్ట్‌సర్క్యూట్ నివారణకు నాణ్యమైన విద్యుత్ తీగలు, పరికరాలను వినియోగించాలని తెలిపారు. అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ప్రతి మండపం వద్ద తగిన అగ్నిమాపక పరికరాలతోపాటు నీరు, ఇసుక అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లే మార్గాలను ఎట్టి పరిస్థితుల్లోనూ మూసివేయరాదని స్పష్టం చేశారు. గణేష్ మండపాల వద్ద భక్తులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున రద్దీ నియంత్రణ, పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ప్రతి మండపంలో ఇద్దరు నిర్వాహకులు 24 గంటలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. మండపం వద్ద నోటీసు బోర్డు, పాయింట్ బుక్ ఏర్పాటు చేసి నిర్వాహకుల సంప్రదింపు వివరాలను అందులో పొందుపర్చాలని సూచించారు. గణేష్ మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదని ఏసీపీ వసుంధరా యాదవ్ స్పష్టం చేశారు. రెండు మైకులతో కూడిన స్పీకర్లను మాత్రమే నిబంధనలకు అనుగుణంగా వినియోగించాలని, ధ్వని స్థాయి ప్రజలకు ఇబ్బంది కలగని విధంగా ఉండాలని సూచించారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే మైక్ సౌండ్ సిస్టమ్ వినియోగించాలని తెలిపారు. అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బంది కలిగించరాదన్నారు. మండపాల వద్ద అసభ్యకరమైన నృత్యాలు, కార్యక్రమాలు నిర్వహించకూడదని స్పష్టం చేశారు. గణేష్ విగ్రహాల ఊరేగింపు, నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసులతో సమన్వయం చేసుకోవాలని ఏసీపీ సూచించారు. పోలీసులు సూచించిన మార్గాలు, సమయాలను తప్పనిసరిగా పాటించాలని, ఊరేగింపులో పాల్గొనే వారు క్రమశిక్షణతో వ్యవహరించేలా నిర్వాహకులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. నిమజ్జన ప్రదేశాల్లో విద్యుత్ ప్రమాదాలు, నీట మునిగే ఘటనలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్నారులు, ఈత రాని వారు నీటిలోకి వెళ్లకుండా నిర్వాహకులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని తెలిపారు. ఏదైనా అనుమానాస్పద పరిస్థితి, సమస్య లేదా అత్యవసర పరిస్థితి తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడంలో మండపాల నిర్వాహకుల పాత్ర కీలకమని ఏసీపీ పేర్కొన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సత్తుపల్లి పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి, మహిళా ఎస్ఐలు కవిత, హరిత, ఎస్ఐలు అశోక్, ప్రదీప్, పోలీస్ సిబ్బంది, సత్తుపల్లి మండలంలోని గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# కందిపాడులో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ ఆదివాసీ గ్రామాల సంక్షేమానికి పోలీసు శాఖ కృషి: డీఎస్పీ అరుణ్‌కుమార్.






- విద్యార్థులకు దుస్తుల పంపిణీ.

**చర్ల సెప్టెంబర్ 11: మీ వార్త ప్రతినిధి:** చర్ల మండలంలోని మారుమూల ఆదివాసీ వలస గ్రామమైన కందిపాడులో శుక్రవారం పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, ఐపీఎస్ ఆదేశాల మేరకు భద్రాచలం డీఎస్పీ అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డీఎస్పీ అరుణ్‌కుమార్ గ్రామాన్ని సందర్శించి స్థానిక ప్రజలతో మాట్లాడారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు, ప్రజల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమంలో భాగంగా మారుమూల ఆదివాసీ గ్రామాల ప్రజలకు పోలీసు శాఖ అండగా ఉంటుందని ఆయన భరోసా కల్పించారు. గ్రామంలో అక్రమంగా గుడుంబా తయారీ, విక్రయాలు, వినియోగానికి దూరంగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు. గుడుంబా కారణంగా కుటుంబాలపై, ముఖ్యంగా యువతపై పడే దుష్ప్రభావాలను వివరించారు. అక్రమ గుడుంబా తయారీ లేదా విక్రయాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా గ్రామంలోని యువత, పిల్లలు విద్యపై ప్రత్యేక దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని డీఎస్పీ సూచించారు. గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. అనంతరం డీఎస్పీ అరుణ్‌కుమార్, చర్ల సీఐ రాజు వర్మలు స్థానిక విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధిని ప్రోత్సహించడంతో పాటు మారుమూల ఆదివాసీ గ్రామాల ప్రజలకు పోలీసు శాఖ అండగా ఉంటుందనే భరోసా కల్పించడం ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో సీఐ రాజు వర్మ, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# నీలాద్రీశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులు.





**సత్తుపల్లి సెప్టెంబర్ 11 మీ వార్త అర్ సి:** పెనుబల్లి మండలం నీలాద్రిలోని శ్రీ నీలాద్రీశ్వర స్వామివారి దేవస్థానంలో శ్రావణ అమావాస్యను పురస్కరించుకుని శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కోనేటిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. అభిషేకం అనంతరం స్వామివారిని రాగి కవచంతో ప్రత్యేకంగా అలంకరించగా, భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా వీఎం బంజర గ్రామానికి చెందిన దోసపాటి లక్ష్మణరావు స్వామివారి ప్రసాదం కోసం 25 కిలోల బియ్యాన్ని విరాళంగా అందజేశారు. శ్రావణ అమావాస్య సందర్భంగా ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# మహిళా కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు.







**ఖమ్మం సెప్టెంబర్ 11 మీ వార్త ప్రతినిధి:** ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు జరిపినట్లు ప్రథమ సంవత్సర విద్యార్థినిలను ద్వితీయ తృతీయ సంవత్సరాల విద్యార్థినులు ఘనంగా విద్యా సంవత్సరానికి స్వాగతం చెపుతూ ఈ వేడుకలు నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ డాక్టర్ బానోత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అందరు బాగా చదివి ఉద్యోగం సాధించి తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ ఏ జె రామారావు, అధ్యాపకులు రవిశంకర్, బొంద్యాలు, రమేష్, ప్రవీణ్, రామకుమార్ స్వామి, సావిత్రి, మల్లేష్, శ్రీనివాసరావ్, రామారావు, కవిత, దీప్తి, పేరెల్లి శ్రీను, వెంకన్న, అశోక్ కుమార్, సాగరిక, సూర్యలక్ష్మి, చరిత్ర, రాజేష్ కుమార్, హేమలత, హర్షవర్ధిని, నిఖిత, జానకి రామ్ ప్రసాద్, సత్యనారాయణ, శోభారాణి, రవి కిరణ్, రవి కుమార్, నాగమణి, విజయ విద్యార్థినులు పాల్గొన్నారు.

# పారంపర్య వైద్యానికి ప్రభుత్వ గుర్తింపునివ్వాలి.

- పూర్వ వైభవం తీసుక రావాలి.
- సదస్సు వివరాలు వెల్లడించిన సంఘం గౌరవ సలహాదారులు రామడుగు వీరభద్రాచారి.


**ఖమ్మం సెప్టెంబర్ 11 మీ వార్త ప్రతినిధి:** పారం పర్య వైద్యానికి ప్రభుత్వం గుర్తింపు నివ్వాలని పారంపర్య వైద్య మహా సంఘం డిమాండ్ చేసింది. ఈ నెల 8,9,10 తేదీల్లో భద్రాచలంలో అఖిల భారత భక్త మార్కండేయ పద్మశాలి ల నిత్య అన్నదాన సత్రంలో పారం పర్య వైద్య మహా సంఘం ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ మేరకు సదస్సు వివరాలను సంఘం గౌరవ సలహాదారులు రామడుగు వీరభద్రాచారి శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సదస్సుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గఢ్, బీహార్,కేరళ, కర్ణాటక, ఒరిస్సా, తమిళనాడు తదితర రాష్ట్రాల నుండి పారం పర్య వైద్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సదస్సులో భారతీయ సనాతన ఆయుర్వేద సిద్ధ వైద్యం, వైద్య విధానాలు , వైద్య గ్రంథాలు , దేశమంతటా వేల సంవత్సరాల నుండి విస్తరించి ఉన్న మన దేశ వారసత్వ సంపదకు మనమంతా వారసులమేనన్నారు. మన వైద్యాన్ని మనం పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. మన పారం పర్య వైద్యానికి ప్రభుత్వం నుండి తగిన గుర్తింపు ను సాధించేందుకు ఈ పారం పర్య మహా సంఘం ముందుకు సాగుతున్నట్లు పలువురు వక్తలు ఉద్ఘాటించినట్లు తెలిపారు. ఈ సదస్సుకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. సంఘం గౌరవ సలహాదారు రామడుగు వీరభద్రాచారి స్వయంగా తయారు చేసిన జీవ గడియారం బయో క్లాక్ ను శివక్షేత్ర పీఠాధిపతులు శివ స్వామీజీ చేతుల మీదుగా ఆయురారోగ్య ప్రదాత అయిన శ్రీ ధన్వంతరీ భగవానుడి కాంస్య విగ్రహాన్ని బహుకరిస్తూ అభినందించి ఆశీర్వదించినట్లు తెలిపారు. తెలంగాణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దొంత యాత్రీ మహర్షి , ఏపీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్ శ్రీనివాసులు, సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ పుత్తూరు సెల్య వైద్యులు చంద్రశేఖర రాజు, వైద్య రత్న, అడవిదేవుడు జమాల్ ఖాన్, యోగి శ్రీ సిద్ధ రామయ్య, మెడిటస్ ప్రొఫెసర్ టీడీయూ బెంగుళూరు హరిరామ మూర్తి, గౌరవ అధ్యక్షులు సర్జన రమేష్, గౌరవ సలహాదారులు దాడే వెంకట్రావ్, ఉపాధ్యక్షులు కామంచి శ్రీనివాస్, భాను ప్రసాద్, కోశాధికారి దుర్గా. రాణి, ఉప కోశాధికారి అరుణాజ్ సహాయ కార్యదర్శులు రాజయ్య, రామకృష్ణయ్య, వెంకటేశ్వర రెడ్డి, వహీద్ అలీ, పద్మారావు, మోహన్, రవీందర్, ఆనందం, శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొని అభినందించారు. ఈ జీవ గడియారం ప్రాముఖ్యత శరీరంలోని త్రి దోషాలైనా వాత, పిత్త, కఫం సమతుల్యతపై మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. ఈ ముడు దోషాలు ఏ మాత్రం అసమ తుల్యతకు గురైనా రోగాల బారిన పడతామన్నారు. ఈ జీవ గడియారం ఏ సమయంలో ఏ పని చేయాలనేటువంటి దినచర్యను, ఆయా సమయాలలో వాత, పిత్త, కఫాల దోషాలను తెలుపుతుందన్నారు. ఈ జీవ గడియారం నిరంతరం దినచర్య తో పాటు మనకు క్రమశిక్షణ నేర్పుతుందనీ వివరించారు.



# చిన్నముసలేరు గిరిజన ఆదివాసులు సాగు చేసుకునే భూముల జోలికి ఫారెస్ట్ అధికారులు రావద్దు. న్యూడెమోక్రసీ.

**భద్రాచలం సెప్టెంబర్ 11 మన మీ వార్త:** ఏపీవో డేవిడ్ రాజు కు వినతి పత్రం. అటవీ హక్కుల చట్టం ప్రకారం 2005 కంటే ముందునుండే చర్ల మండలం చిన్నముసలేరు గిరిజన ఆదివాసులు పోడు సాగుచేసుకొని పత్తి వరి ఇతర పంటలు సాగు చేసుకోని జీవనం కొనసాగిస్తున్నారనీ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 సంవత్సరంలో ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా బెదిరింపులకు పాల్పడి చిన్నముసిలేరు గిరిజన ఆదివాసీలను బెదిరించి ఆదివాసీల పైన అక్రమ కేసులు పెడతాం మీరు ఆ భూమి వదిలేయకుంటే అని చెప్పి భయభ్రాంతులకు గురిచేసి వాళ్లతోనే అక్రమంగా సంతకాలు పెట్టించుకొని ఈరోజు వాళ్ల భూమి 45 ఎకరాలకుట్రెంచ్ లు కొట్టడం జరిగింది. మిగతా 35 ఎకరాల భూమిని కూడా సాగు చేయకుండా ఇవాళ ఫారెస్ట్ అధికారులు గత ఆరు నెలల నుండి ట్రెంచ్ లు కొట్టే ప్రయత్నానికి పూనుకుంటా ఉన్నరూ. ఆయన అన్నారు ఇట్లాంటి పద్ధతులు మానుకోవాలని చెప్పి ఫారెస్ట్ అధికారులకు రిప్రెండేషన్లు చేశాం ఐటిడిఏ అధికారులను కలిశాం కలెక్టర్ ను కలిసి కూడా మా బ్రతుకులు బాగుచేసి మా భూమిలో మేము సాగు చేసుకుంటాము అని వారు అన్నారు ఇన్ని సంవత్సరాలు రాని ఫారెస్ట్ అధికారులు ఈ సంవత్సరం వచ్చి ఆ భూములకు దిగొద్దు మీ పైన కేసులు పెడతాం మిమ్మల్ని జైలుకు పంపుతామని చెప్పి బెదిరింపులకు పాల్పడతా ఉన్నారు. భూమిని నమ్ముకొని భూమిని సాగు చేసుకుని బ్రతుకుతున్న ఆదివాసీలను భయభ్రాంతులకు గురి చేయకూడదని వారు ఏమి వందల వేల ఎకరాలు కొట్టుకోవడం లేదని మనిషికి ఎకరం మాత్రమే సాగు చేసుకుంటున్నారని దీనిని ఫారెస్ట్ అధికారులు ఉన్నతాధికారులు గమనించాలని కోరుతా ఉన్నాం. ఇట్టి విషయంపై ఈరోజు ఐటీడీఏ భద్రాచలం ఏపీవో డేవిడ్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోడి జానకక్క, తుర్ర వెంకటమ్మక్క, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ దుమ్ముగూడెం మండల కార్యదర్శి కుంగారావు, ఏఐటిఎఫ్ ఆల్ ఇండియా ట్రైబల్ ఫారం జిల్లా నాయకులు మట్ల నరసింహారావు, సరళ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సంతపూర్ సురేష్, మండల నాయకులు తుర్రం సత్తిబాబు, ఉండి కృష్ణరావు, సోడి వెంకటేష్, గుర్రం సీతమ్మ, సాయిల అర్జమ్మ, సోడి రత్తమ్మ, సోడి దుర్గా, కల్లూరు సరోజిన, శ్యామల, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.





## ఎర్రవల్లిలో పసుపు నీళ్లు చల్లి శుద్ధి చేయడం దుర్మార్గపు చర్య.

- కాంగ్రెస్ నాయకులుగుడిపూడి తిరుమల రావు.



**కారేపల్లి సెప్టెంబర్ 11 మీ వార్త ప్రతినిధి:** ఎర్రవల్లిలో ప్రజాస్వామ్యబద్ధంగా డప్పులు కొట్టి నిరసన తెలిపిన ప్రదేశంలో అనంతరం పసుపు నీళ్లు చల్లి 'శుద్ధి' చేయడం అత్యంత దుర్మార్గమైన, అవమానకరమై చర్య అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు తీవ్రంగా ఖండించారు. మండల పరిధిలోని కారేపల్లి గ్రామంలో శుక్రవారం మాట్లాడుతూ.. రాజకీయాల్లో విమర్శలు, నిరసనలు సహజమని, వాటికి రాజకీయంగానే సమాధానం చెప్పాలి తప్ప ఇలాంటి చర్యలతో ప్రజల మధ్య విభేదాలు పెంచడం సరికాదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను, నిరసన తెలిపే హక్కును ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు.
ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ తమ అభిప్రాయాన్ని, నిరసనను శాంతియుతంగా తెలియజేసే హక్కు ఉందని, నిరసన తెలిపిన ప్రదేశాన్ని అపవిత్రమైనదిగా భావించేలా పసుపు నీళ్లు చల్లడం నిరసనకారులను అవమానించే చర్యగా భావించాల్సి వస్తుందని పేర్కొన్నారు.

## ప్రకృతి వైద్య సేవలకు 'ఉత్తమ సేవా' పురస్కారం.



- వైద్య సుగుణారావు కు ఘన సన్మానం.

**కొత్తగూడెం సెప్టెంబర్ 11 మీ వార్త ఆర్ సి:** పారంపర్య వైద్య రంగంలో ప్రకృతి వైద్యం తోపాటు, ఆల్టర్నేటివ్ తెరపిస్ట్ గా విశిష్ట సేవలు అందిస్తున్న వైద్య జి. సుగుణారావుకు ప్రతిష్టాత్మక' వైద్య ఉత్తమ సేవాపురస్కారం' అవార్డు లభించింది. భద్రాచలంలో నిర్వహించిన పారంపర్య వైద్య మహాసంఘం (పీవీఎంఎస్) తెలంగాణ 3వ మహాసభలో ఆయనకు ఈ పురస్కారాన్ని ప్రదానం చేసి ఘనంగా సత్కరించి, సన్మానించారు. గురువారం రాత్రి మూడో రోజు ముగింపు సందర్భంగా, మహాసభలో యోగ గురువు, భారత ధర్మ దేవత బ్రహ్మచారి, శైవ క్షేత్ర పీఠాధిపతులు, శ్రీ శ్రీ శ్రీ శివ స్వామీజీ, పారంపర్య వైద్య మహాసభ అధ్యక్షుడు దొంత యాత్రి మహర్షి, ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వర్లు, మహర్షి గోశాల వ్యవస్థాపకులు సజ్జన రమేష్, పుత్తూరు చంద్రశేఖర రాజు, ఉపాధ్యక్షులు రామంచి శ్రీనివాస్, కోశాధికారి దుర్గారాణి, వైద్యశ్రీ జమాల్ ఖాన్ ల చేతులమీదుగా వైద్య సుగుణారావు అవార్డును అందుకున్నారు. అనంతరం నిర్వాహకులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సంద ర్భంగా సుగుణారావు మాట్లాడుతూ.. పారంపర్య వైద్య విధానాలకు మరింత గుర్తింపు తీసుకురావడంతో పాటు,ప్రజలకు ఉపయోగపడేలా కృషి చేస్తానని తెలిపారు. అవార్డుతో సత్కరించిన పారంపర్య వైద్య మహాసంఘం రాష్ట్ర నాయకత్వానికి, శ్రీశ్రీ శివ స్వామిజిలకు కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారంపర్య వైద్య రంగానికి చెందిన పలువురు ప్రతి నిధులు, వైద్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## మూడు గ్రామాలకు రహదారి బంద్ చేస్తారా..

- తక్షణమే ప్రత్యామ్నయం దారి చూపండి.
- కాంగ్రెస్ నాయకులు మేకల వెంకటేశ్వర్లు.



**నేలకొండపల్లి సెప్టెంబర్ 11 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి మండలం లోని కోనాయిగూడెం-ఆరెగూడెం గ్రామాల మధ్య నందిగామ బ్రాంచి కెనాల్ పై ప్రత్యామ్నయం రహదారి ని వెంటనే చూపాలని మండల కాంగ్రెస్ నాయకులు మేకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. రహదారి లేక ప్రజలు, రైతులు పడుతున్న ఇబ్బందులను పరిశీలించేందుకు బ్రిడ్జిని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. వంతెన నిర్మాణ పనులు నత్తనడకగా వలన ప్రజలకు ఇబ్బందిగా మారిందన్నారు. వంతెన నిర్మాణంలో ఉన్నందున్న.కాలువ లోనే రాకపోకలకు ప్రత్యేకంగా రహదారిని ఏర్పాటు చేశారన్నారు. కానీ ప్రస్తుతం తాగునీటి సౌకర్యం కోసం కాలువలో అడంగా వేసిన రహదారి మటి ని తొలిగించారని దాని వలన రాకపోకలకు ప్రత్యామ్నయం చూపకపోవటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. కోనాయిగూడెం, ఆరెగూడెం, ఆచార్లగూడెం గ్రామాల కు చెందిన ప్రజలు, రైతులు అవస్థలు పడుతున్నారని అన్నారు.కనీసం మూడు కిలోమీటర్ల దూరం వరకు వెళ్లి తిరిగి రావాల్సి వస్తుందని, రైతులు నిత్యం వ్యవసాయ పనుల కోసం పోలాలకు వెళ్లాల్సి వస్తుందని.రైతులకు సాయంత్రం, రాత్రి వేళలలో ఇబ్బందిగా మారుతుందన్నారు. ఇప్పటికే నాలుగు రోజులుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు అధికారులు కానీ అటు కాంట్రాక్టర్ కానీ పట్టించుకోక పోవటం దారుణం అన్నారు. కనీసం పెద్ద పైపులు వేసి వెంటనే ప్రత్యామ్నయం రహదారి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆనం వెంకటరెడ్డి, చెరుకుపల్లి రాజేష్, వడ్లమూడి వెంకటేశ్వర్లు, మేకల ఆర్జున్, కర్ల ఆశోక్, బోయిన కొండలు, వుల్లోజి రాకేష్, కొత్తపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించటమే లక్ష్యం.

- కలెక్టర్ చోరవ తో రూ.1.80 లక్షలు మంజూరు.
- జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి రాజశేఖర్ గౌడ్.



**నేలకొండపల్లి సెప్టెంబర్ 11 మీ వార్త ఆర్ సి:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించటమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్.కె. రాజశేఖర్ గౌడ్ పేర్కొన్నారు. నేలకొండపల్లి. మండల కేంద్రంలోని ప్రభుత్వ హస్పిటల్ ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు.ఓపీ రోగుల వద్ద కు వెళ్లి వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. మందుల స్టాక్ ను పరిశీలించారు. వైద్యాధికారులు. సిబ్బందితో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు.పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు.ప్రభుత్వ హస్పిటల్స్ లో కార్పోరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు నేలకొండపల్లి సీహెచ్సీ కి రోగుల సంఖ్య ఎక్కువగా వస్తున్న విషయం' ను. అవసరమైన మందులు గురించి జిల్లా కలెక్టర్ దృపికి తీసుకెళ్లినట్లు తెలిపారు. స్పందించిన కలెక్టర్ ప్రత్యేక చోరవతో రూ.1.80 లక్షలు మంజూరు చేశారని పేర్కోన్నారు. నేలకొండపల్లి సీహెచ్సీ 50 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ గా చేసే ప్రతిపాధనలు ప్రభుత్వం వద్ద కు చేరిందన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చోరవతో త్వరగా అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్.మంగళ, డాక్టర్.కె. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం ను పొందండి.



**నేలకొండపల్లి సెప్టెంబర్ 11 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి మండలం కోరుట్ల గూడెం గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారం ను ప్రతీ ఒక్కరూ పొందాలని కోరట్లగూడెం అంగన్వాడీ టీచర్ బచ్చలకూరి నిర్మల సూచించారు.జాతీయ పోషకాహార మాసోత్సవం సందర్భంగా శుక్రవారం అంగన్వాడీ కేంద్రంలో వివిధ రకాల పోషకాహారం వంటలను ప్రదర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు.కేంద్రంలో అందించే పౌష్టికాహారం గర్భిణీలకు. బాలింతలకు, చిన్నారుల ఆరోగ్యం శ్రీరామరక్ష అన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పౌష్టికాహారం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక ప్రజావేదిక.



**నేలకొండపల్లి సెప్టెంబరు 11 మీ వార్త ఆర్ సి:** మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో జరిగిన పనుల పై శుక్రవారం సామాజిక తనీఖీ ని నిర్వహించారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో రైతు వేదిక లో నిర్వహించిన సామాజిక తనీఖీ కి 32 గ్రామ పంచాయతీలలో జరిగిన పనుల గురించి పంచాయతీల వారీగా చర్చించారు. ఏప్రిల్, 1, 2025 నుంచి 31,మార్చి 2026 వరకు జరిగిన పనుల పై ప్రజా వేదిక ను నిర్వహించారు. నేలకొండపల్లి మండలంలోని మొత్తం 1029 పనులు నిర్వహించగా.. దాదాపు రూ.7.3 కోట్లు కూలీలకు వేతనాలు, మెటిరియల్ కు చెల్లించారు. పంచాయతీరాజ్ ఇతరత్రా పనుల గురించి క్షేత్ర స్థాయిలో జరిగిన సామాజిక తనీఖీ నివేదికలను చదివి వినిపించారు. పలు పంచాయతీలలో కూలీలు అందలేదని. మరి కొన్ని, చోట్ల పనులు పూర్తి స్థాయిలో కనిపించలేదని. వివిధ సమస్యల పై నివేదికలను ఇవ్వటంతో జిల్లా అధికారులు రికవరికి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ అడిషనల్ పీడీ శిరిష, ఏపీడీ శ్రీదేవి,ఎంపీడీఓ యం.యర్రయ్య, పంచాయతీ సర్పంచ్ లు, ఎస్ఆర్పీ బీ.తిరపతిరావు, ఈజీఎస్ ఏపీవో లు సునీత,అమ్మజాన్, డీఆర్పీ, ఈసీ, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీలోకి.

- మల్లెబోయిన ఉపేందర్.




**నేలకొండపల్లి సెప్టెంబర్ 11 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి మండలంలోని భైరవునిపల్లి గ్రామానికి చెందిన మల్లెబోయిన ఉపేందర్ కు ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీలో చోటు దక్కింది. గురువారం యాదగిరిగుట్టలో నిర్వహించిన ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభల్లో ఉపేందర్‌ను రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామస్థాయి నుంచి యువజన ఉద్యమంలో చురుకుగా పనిచేస్తూ మండల, జిల్లా స్థాయిలో వివిధ బాధ్యతలు నిర్వహిస్తున్న ఉపేందర్‌కు రాష్ట్ర కమిటీలో చోటు దక్కడం నేలకొండపల్లి మండల యువజన ఉద్యమానికి దక్కిన గౌరవంగా పలువురు నాయకులు కొనియాడారు. యువత సమస్యలపై నిరంతరం పోరాడుతూ ఏఐవైఎఫ్‌ను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ఉపేందర్ ఎన్నిక పట్ల సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్, కనకబండి సీతారాములు, మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావుతో పాటు పలువురు సీపీఐ నాయకులు, ఏఐవైఎఫ్ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. యువజన ఉద్యమంలో మరింత క్రియాశీలంగా పనిచేస్తూ నిరుద్యోగం, డ్రగ్స్ నియంత్రణ, విద్య, ఉపాధి తదితర సమస్యలపై యువత తరఫున పోరాటాలను ఉధృతం చేయాలని వారు ఆకాంక్షించారు.

# హరిచంద్రపురం పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్, షూస్ పంపిణీ.





**కామేపల్లి సెప్టెంబర్ 11 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని హరిచంద్రపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ అజ్మీ ర ద్వాలి, ఉప సర్పంచ్ అజ్మీర బస్సీలాల్, వార్డు సభ్యురాలు ఏ.పద్మ ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫామ్, షూస్ ను పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తల్లిదండ్రులు విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని కోరారు. ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యా బోధన చేస్తున్నందున వినియోగించుకోవాల్సిన అవసరం విద్యార్థుల పైన ఎంతైనా ఉందన్నారు. నాణ్యమైన విద్యా బోధన, మెరుగైన సదుపాయాలు, రుచికరమైన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు ఉపాధ్యాయులు అందిస్తుండటం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు డి.ఇందిర, ఎస్ కే ఆశా సుల్తానా, గ్రామ పెద్దలు గుగులోత్ రాందాస్, బి. నరేష్, భాగం రంగారావు, అజ్మీర చిన్న తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 13న ఖమ్మంలో జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర శంఖారావం సభ డా. గడల శ్రీనివాసరావు.

- ఖమ్మం కేబుల్ బ్రిడ్జికి వనజీవి రామయ్య వారధిగా పేరు పెట్టాలని డిమాండ్.
- ఉమ్మడి జిల్లా ముగ్గురు మంత్రుల పనితీరుపై తీవ్ర విమర్శలు.




**ఖమ్మం సెప్టెంబర్ 11 మీ వార్త ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర శంఖారావం సభను విజయవంతం చేయాలని ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జనసేన పార్టీ అభ్యర్థి, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. గడల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఖమ్మం కాల్వఒడ్డులోని యంబి గార్డెన్స్‌లో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో ప్రత్యేక లంచ్ మీట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో చిట్ చాట్ మాట్లాడుతూ పలు కీలక అంశాలను వెల్లడించారు.ఈ యొక్క సభకు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి తోపాటు, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ శ్రీ నేమూరి శంకర్ గౌడ్ జనసేన పార్టీ తెలంగాణ ప్రచార కార్యదర్శి రాక్. సాగర్ మరియు జనసేన పార్టీ తెలంగాణ అగ్ర నాయకులు హాజరవుతున్నారు. కాబట్టి ఈ యొక్క సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ శ్రేణులకు గడల శ్రీనివాస రావు పిలుపునిచ్చారు.సభా ప్రాంగణానికి వనజీవి రామయ్య ప్రాంగణంగా నామకరణం సెప్టెంబర్ 13న ఖమ్మం యంబి గార్డెన్స్ వేదికగా నిర్వహించే జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర శంఖారావం భారీ బహిరంగ సభా ప్రాంగణానికి పర్యావరణ ప్రేమికుడు, పద్మశ్రీ పురస్కార గ్రహీత గౌరవార్థం వనజీవి రామయ్య ప్రాంగణం గా నామకరణం చేస్తున్నట్లు డా. గడల శ్రీనివాసరావు ప్రకటించారు.ఖమ్మం కేబుల్ బ్రిడ్జికి వనజీవి రామయ్య వారధిగా పేరు పెట్టాలి కోట్లాది మొక్కలు నాటి దేశవ్యాప్తంగా ఖమ్మం జిల్లాకు గుర్తింపు తెచ్చిన వనజీవి రామయ్య సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని ప్రతిష్టాత్మక కేబుల్ బ్రిడ్జికి వనజీవి రామయ్య వారధిగా తక్షణమే ప్రభుత్వం నామకరణం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముగ్గురు మంత్రుల పనితీరుపై విమర్శలు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రుల పనితీరు నిరాశాజనకంగా ఉందని డా. గడల ధ్వజమెత్తారు. జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ ప్రజాసమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని, నిరుద్యోగులు, పట్టభద్రుల సమస్యలను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం ఉన్నా జిల్లా సమగ్ర అభివృద్ధిని గాలికొదిలేశారని విమర్శించారు.పట్టభద్రుల సమస్యలపై సమరశంఖం నిరుద్యోగ యువత, ఉద్యోగులు, పట్టభద్రుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా జనసేన పనిచేస్తుందని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిజమైన ప్రజా గొంతుకగా నిలవడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ శంఖారావం సభ ద్వారా పార్టీ భవిష్యత్ రాజకీయ కార్యాచరణను ప్రకటించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు రాము యాదవ్,ఖమ్మం జిల్లా కోఆర్డినేట్ మిర్యాల రామకృష్ణ, సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి నరేష్, జనసేన పార్టీ జిల్లా నాయకులు, జనసేన పార్టీ వివిధ విభాగాల నాయకులు, వీర మహిళలు, జనసేన పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# దళిత ద్రోహులకు బుద్ధి చెప్పేదాకా వదలం.




- ఖమ్మంలో కాంగ్రెస్ దళిత గర్జన బీఆర్ఎస్, బీజేపీ దళిత వ్యతిరేక ముఠాలు.
- ర్యాలీలో నిప్పులు చెరిగిన జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షుల్లు నూతి సత్యనారాయణ గౌడ్, నాగండ్ల దీపక్ చౌదరి.



**ఖమ్మం సెప్టెంబర్ 11 మీ వార్త ప్రతినిధి:** బీఆర్ఎస్, బీజేపీ పార్టీల దళిత వ్యతిరేక, మనువాద దాష్టీకాన్ని ఖండిస్తూ ఖమ్మంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ గర్జన చేశాయి. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ జిల్లా కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ఆధ్వర్యంలో సంజీవరెడ్డి భవన్ నుండి జెడ్పీ సెంటర్ లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు వేలాది మంది కార్యకర్తలతో బీ ఆర్ ఎస్, బీ జె పి పార్టీల దళిత వ్యతిరేక చర్యలను ఖండిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తాతా మధు సభ్యత్వం రద్దు చేయాలి, ఉత్తరాఖండ్ లో ఏఐసీసీ అధ్యక్షుడు, దళిత బిడ్డ మల్లిఖార్జున ఖర్గే కాలు పెట్టిన ప్రదేశాన్ని బీజేపీ మనువాదులు పసుపు నీళ్లతో కడిగిన వికృతం మరువక ముందే తెలంగాణలో అదే సంస్కృతిని బీఆర్ఎస్కొనసాగిస్తోందని ధ్వజమెత్తారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లాంటి దళిత నాయకుడిపై శాసనమండలి సభ్యుడు తాతా మధు కారు కూతలు కూయడం, ఆపై దళితులు నిరసన తెలిపిన ఎర్రవల్లి రోడ్లను పసుపు నీళ్లతో శుద్ధి చేయడం ఇది దళితుల ఆత్మగౌరవంపై దాడి కాదా ఇది అంటరానితనం కాదా? బీఆర్ఎస్ అనేది దళిత ద్రోహుల పార్టీ అని మరోసారి తేలిపోయింది అని అన్నారు. అదే విధంగా ప్రజా సమస్యలను లోతుగా చర్చించి పరిష్కారమార్గం వెతకడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు మరియు సహచర మంత్రివర్గ సభ్యులు ప్రజా పాలన గావిస్తున్న ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నారని అది చూసి ఓర్వలేని బీ ఆర్ ఎస్ నాయకులు ఉద్దేశ్య పూర్వకంగా ఒక ఘర్షణ వాతావరణం సృష్టించి అలజడి అశాంతి లేపి రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తున్నారని నూతి సత్యనారాయణ గౌడ్,నాగండ్ల దీపక్ చౌదరి, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు అన్నారు.ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని మంచి ప్రవర్తనతో మెలగాలని, లేకపోతే తెలంగాణ ప్రజలు మరోసారి బొంద పెడతారని హెచ్చరించారు. తాతా మధుసూదన్ శాసనమండలి సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లోనే బీఆర్ఎస్, బీజేపీలకు ప్రజలు తగిన శాస్తి చేశారు. విజ్ఞత గల తెలంగాణ ప్రజలు మీ దళిత వ్యతిరేక చర్యలను నిశితంగా గమనిస్తున్నారు అని అన్నారు.ఈ ర్యాలీకి పిలుపు ఇచ్చిన వెంటనే జిల్లా నలుమూలల నుండి భారీగా తరలివచ్చి జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య, పట్టాభి, అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, బొడ్డు బొందయ్య, మొక్క శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, విప్లవ కుమార్ తదితర జిల్లా నాయకులు , బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు భారీగా పాల్గొన్నారు.

# పండితాపురం ఆరోగ్య ఉప కేంద్రం ను సందర్శించిన అడిషనల్ డిఎంహెచ్ఓ.




**కామేపల్లి సెప్టెంబర్ 11 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం పండితాపురం ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రంను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ బెజవాడ సైదులు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది తో సమీక్షించారు. గర్భిణీ స్త్రీల వివరాలు, ఎన్ సి డి రోగులు,వారికి అందిస్తున్న వైద్య సేవలను కూడా అడిగి తెలుసుకున్నారు. రికార్డులు, రిజిస్టర్ లను పర్యవేక్షించారు.గ్రామంలో పర్యటించి డ్రై డే కార్యక్రమాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సృజన, సూపర్వైజర్ నరేందర్ నాయక్, ఏఎన్ఎంలు రామలక్ష్మి, అంజమ్మ, ఆశా కార్యకర్త ఆరోగ్యం పాల్గొన్నారు.

# బర్లగూడెం సర్పంచ్ కిషన్ ఆధ్వర్యంలో దోమల నివారణకు ఫాగింగ్.




**కామేపల్లి సెప్టెంబర్ 11 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం దోమల నివారణకు శుక్రవారం ఫాగింగ్ ముమ్మరంగా నిర్వహించారు.సర్పంచ్ మాలోత్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో వర్షాకాలం దృష్ట్యా ఈ ముందస్తు చర్యలు చేపట్టారు.ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా  తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సుభాష్ నగర్ వాసుల 'ఆశాజ్యోతి' ఎయిడెడ్ స్కూల్..




- సర్పంచ్ పూనెం కృష్ణ.
- ఎంఈఓ బెక్కంటి శ్రీనివాస్ రావు.

**భద్రాచలం సెప్టెంబర్ 11 మన మీ వార్త:** భద్రాచలం సుభాష్ నగర్ కాలనీలో పనిచేస్తున్న గోపాలకృష్ణ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల స్కూల్ గ్రామస్తుల ఆశాజ్యోతి గా నిలుస్తుందని భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం.కృష్ణ అభిప్రాయం వ్యక్తం చేశారు. బలహీన బడుగు వర్గాలకు అభ్యున్నతి కోసం మూడు దశాబ్దాల కాలము నుండి అంకితభావంతో  సుభాష్ నగర్ లో ఈ పాఠశాల పేద విద్యార్థులకు ఆశాదీపంగా పనిచేస్తుందని వార్డు నెంబర్ గోపి తెలిపారు.

ఈ పాఠశాలల 1995 ఒక చిన్న గుడిసెలో ప్రారంభమైన ఈ పాఠశాల 2022 లో జిల్లా స్థాయిలో గుర్తింపు తెచ్చుకొని జిల్లా కలెక్టర్ చేతులమీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొంది అనంతరం  2023 సంవత్సరము లో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకొని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయిని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి చేతుల మీదుగా  రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయగా అవార్డు స్వీకరించటం ఆమె కృషికి నిదర్శనమని వార్డు మెంబర్ గోపి హర్షధ్వనాల మధ్య ప్రధానోపాధ్యాయుని కృషిని అభినందించారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో చదివే లిప్రతి విద్యార్థి తల్లిదండ్రులు కూడా ఇదే పాఠశాలలో చదువుకున్నారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయిని వేంపాటి ఉషారాణి చెప్పటంతో అక్కడ ఉన్న ప్రతి ఒక్కరు ఆశ్చర్యంతో ఆనందం వ్యక్తం చేశారు. 1996 గోదావరి వరదల్లో పాఠశాల మొత్తం శిధిలావస్థకు చేరి కింద పడిపోవటంతో దిక్కుతోచని స్థితిలో ఆ కాలనీవాసులు నానాజీ   వారిని ఒప్పించి మెప్పించి తాత్కాలిక రేకుల షెడ్డు నిర్మించి 2020 అదే షెడ్లో పాఠశాలను నిర్వహించారు. అనంతరం పలుమార్లు వరదల్లో రేకుల షెడ్డు కూడా ప్రమాదంగా మారటంతో ఎప్పుడు షెడ్డుపడి విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందో అని ముందస్తు జాగ్రత్తతో ప్రధానోపాధ్యాయిని ఐటిసి పేపర్ బోర్డ్ సారపాక వారి సహాయం కోసం పలుమార్లు అభ్యర్థన చేయటంతో కంపెనీ ప్రతినిధులు సర్వే నిర్వహించి పాఠశాల అవసరాన్ని గుర్తించి 2022  కరస్పాండెంట్, ప్రధాన ఉపాధ్యాయుని సమన్వయంతో  పాఠశాల భవన నిర్మాణానికి 20% ఆర్థిక సహాయాన్ని ఐ టి సి కంపెనీకి అందించి  నూతన పక్క భవనాన్ని నిర్మించి పాఠశాల ప్రాంగణం చుట్టూ ప్రహరి గోడ నిర్మాణంతో జిల్లాలోనే ఒక మోడల్ స్కూల్ మైమరిపించే విధంగా పాఠశాల పనిచేస్తున్నట్లు గ్రామస్తులు నూకా రత్నం తెలిపారు.

ప్రస్తుతం ఈ పాఠశాల పక్కా భవనం పిల్లలందరికీ పక్కా రన్నింగ్ వాటర్ తో కూడిన మరుగుదొడ్లు, వాష్ బేసిన్ అన్ని రకాల వసతులు ఈ పాఠశాల సొంతం అని వారు అభిప్రాయం తెలియజేశారు. గ్రీన్ భద్రాద్రి వారి సహాయ సహకారాలతో పాఠశాల ప్రాంగణం మొత్తం పెద్దపెద్ద వృక్షాలతో పచ్చని వాతావరణానికి ఈ పాఠశాల కేరాఫ్ అడ్రస్‌లి గా మారింది అని చెప్పక తప్పదు. ఈ నేపథ్యంలో ఈ పాఠశాలలో ప్రతి విద్యార్థి తెలుగు, ఇంగ్లీష్,గణితం అంశాలలో కనీస అభ్యసనా సామర్థ్యాలు సాధించి మౌఖికంగా ఏ లెక్కల అడిగినా టక టక చెప్పి అందర్నీ అబ్బురపరచటం గమనార్హం అని మండల విద్యాశాఖ అధికారి బెక్కంటి శ్రీనివాస్ రావు అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ చేతులమీదుగా  విద్యార్థులందరికీ నూతన ఏకరూప దుస్తులు అందించారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు అందరి సమక్షంలో ప్రధానోపాధ్యాయని, మండల విద్యాశాఖ అధికారి పాఠశాలకు విచ్చేసిన గ్రామ సర్పంచ్ పూనెం. కృష్ణను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూనెం.కృష్ణ, వార్డు నెంబర్ కావూరి.గోపి,మండల ఏపిఎం, టైలర్ దాసు, పాఠశాల క్లస్టర్ రిసోర్స్ పర్సన్ గోపికృష్ణ, ఎండిఎం నిర్వాహకురాలు నూకరత్నం తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా నుంచి బంగారం తరలిస్తున్న నెదర్లాండ్స్

**హైదరాబాద్ :** రష్యా, ఉక్రెయిన్ వార్ కారణంగా యూరప్, అమెరికా, ఇరాన్ యుద్ధం కారణంగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ యుద్ధాల ప్రభావం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతోంది. అనిశ్చితి పెరుగుతున్న సమయంలో అమెరికాపై విశ్వాసం కూడా సన్నగిల్లుతోంది. నెదర్లాండ్స్ కేంద్ర బ్యాంకు (డీఎన్‌బీ) కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికాలోని గణనీయమైన పరిమాణంలో బంగార నిల్వలను సురక్షిత ప్రదేశానికి మార్చింది. అమెరికా, కెనడా నుంచి సుమారు 86 టన్నుల బంగారాన్ని తీసుకొచ్చి లండన్‌లోని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వాల్ట్‌లో ఉంచింది. సంక్షోభ సమయంలో తక్షణ లావాదేవీలకు అనుకూలంగా ఉండేలా చేసిన వ్యూహంగా భావిస్తున్నారు.ఈ ఏడాది మార్చి నుంచి ఆగస్టు మధ్య కాలంలో తరలింపు ఆపరేషన్ జరిగింది. మొదటి దశలో సుమారు 27 టన్నులను అమెరికా, కెనడా బ్యాంకుల నుంచి నేరుగా తీసుకొచ్చి నెదర్లాండ్స్ మీదుగా లండన్‌కు చేర్చారు. మిగిలిన భాగాన్ని న్యూయార్క్‌లో విక్రయించి, లండన్‌లో తిరిగి కొనుగోలు చేసే పద్ధతిని అవలంబించారు. రవాణా సమయంలో ఎదురయ్యే ప్రమాదాలు, భద్రతా సవాళ్లను దృష్టిలో ఉంచుకుని వివిధ దశల్లో, వేర్వేరు రూపాల్లో ఈ ప్రక్రియను పూర్తి చేశామని డచ్ కేంద్ర బ్యాంకు స్పష్టం చేసింది. ఇలా చేయడం వల్ల ఏకమొత్తంలో తరలించే రిస్క్ తగ్గిందని తెలిపింది.ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితులే బంగారం తరలింపునకు ప్రధాన కారణం.. అమెరికా, కెనడా మధ్య పరస్పర సుంకాలు విధించుకుంటున్న వాణిజ్య ఉద్రిక్తతలు, ఇరాన్‌తో సంబంధించిన ఉద్రిక్తతలు, పశ్చిమాసియా అశాంతి వంటివి ప్రపంచ వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయి. ఇటువంటి అనిశ్చిత వాతావరణంలో బంగారం వంటి ఆస్తిని సులభంగా యాక్సెస్ చేసుకునే, వ్యాపారం చేసే ప్రదేశంలో ఉంచాలనే ఆలోచనతోనే ఈ చర్య తీసుకున్నట్లు అధికారులు



పేర్కొన్నారు.లండన్ ప్రపంచంలోనే అతిపెద్ద బంగార మార్కెట్‌గా నిలుస్తోంది. అక్కడ కొనుగోలు, విక్రయం, తాకట్టు వంటి లావాదేవీలు చాలా సులభం, వేగవంతం. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వాల్ట్‌లు అత్యంత ఉన్నత స్థాయి భద్రతా వ్యవస్థతో కూడి ఉన్నాయి. బాంబు దాడులను కూడా తట్టుకునేలా నిర్మించబడ్డాయి, అనధికార ప్రవేశం దాదాపు అసాధ్యం. ప్రపంచంలోని మొత్తం బంగార నిల్వల్లో సుమారు ఐదో వంతు ఇక్కడ ఉంది. వీటిలో 90 శాతానికి పైగా వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు, పెద్ద సంస్థలకు చెందినవి. కేవలం చిన్న భాగమే స్థానికం. అంతేకాకుండా, వాల్ట్ లోపలే ఒక దేశం నిల్వ నుంచి మరొక దేశం నిల్వకు మార్చడం ద్వారా తరలింపు పూర్తవుతుంది. భౌతిక రవాణా అవసరం లేకుండానే దేశాల మధ్య బదిలీ సాధ్యమవుతుంది. ఇది సంక్షోభ కాలంలో కీలక ప్రయోజనం.అనేక దేశాలు తమ బంగార నిల్వలను ఎక్కువ భద్రతా, లిక్విడిటీ ఉన్న ప్రాంతాలకు మార్చుకుంటున్న ధోరణిని కనిపిస్తోంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భౌగోళిక రాజకీయ రిస్కులు పెరిగే కొద్దీ, బంగారం వంటి సంప్రదాయ ఆస్తులపై ఆధారపడటం పెరుగుతుంది. అయితే, ఇటువంటి తరలింపులు ఖర్చు, సమయం, సమన్వయం అవసరమైన క్లిష్టమైన ప్రక్రియలు. భవిష్యత్తులో మరిన్ని కేంద్ర బ్యాంకులు ఇలాంటి జాగ్రత్త చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

## తాత్కాలిక మెరిట్ జాబితాలపై అభ్యంతరాల స్వీకరణ.

- ఐటీడీఏ పీవో బి.రాహుల్.



**భద్రాచలం సెప్టెంబర్ 11 మన మీ వార్త:** 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఖమ్మం రీజియన్ పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ విద్యాలయాలలో తాత్కాలిక ప్రాతిపదికన బోధన సిబ్బంది. నియామకానికి సంబంధించి అర్హులైన అభ్యర్థుల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి, అభ్యర్థులు దరఖాస్తు సమయంలో సమర్పించిన వివరాలు మరియు అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా తాత్కాలిక మెరిట్ జాబితాలు సిద్ధం చేయబడినదని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సంబంధిత పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తాత్కాలిక మెరిట్ జాబితాలను పరిశీలించి, తమ పేరు, విద్యార్హతలు, మెరిట్, రాజు/చీజు ఽ్రాష్ట్ర.ణ లేదా ఇతర సంబంధిత వివరాలలో ఏమైనా అభ్యంతరాలు / తప్పులు ఉన్నట్లయితే, తగిన ఆధారాలతో తమ అభ్యంతరాలను సమర్పించ చెప్పగలరని ఆయన అన్నారు. అభ్యంతరాలను ఈనెల 15వ తేదీన  సా ॥ 05 గం ॥ లోపు మాత్రమే  కార్యాలయ పనివేలలో, ప్రాంతీయ సమన్వయ అధికారి కార్యాలయం (గురుకులం), ఐటీడీఏ, భద్రాచలం నందు నేరుగా సమర్పించవలెనని ఆయన అన్నారు. అభ్యంతరాలను సమర్పించే అభ్యర్థులు తమ అభ్యంతరానికి సంబంధించిన ధ్రువపత్రాల నకళ్లను తప్పనిసరిగా జతపరచవలెనని, నిర్ణీత గడువు అనంతరం అందిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోబడవని ఆయన అన్నారు.

అందిన అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం, అర్హత మరియు సంబంధిత నియామక నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టబడునని ఆయన అన్నారు.

ఇతర వివరముల కొరకు  చరవాణి నంబర్: 8500136628 సంప్రదించి తెలుసుకోవాలని ఆయన కోరారు.

## డంపింగ్ యార్డు  వరకు పోరాటం ఆగదు.

- సీపీఎం మండల కమిటీ

**చర్ల  సెప్టెంబర్ 11 మీ వార్త ప్రతినిధి:** చర్ల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని సాయినగర్, రాజయ్యనగర్, విజయకాలనీ జనావాసాలకు సమీపంలో ఉన్న డంపింగ్ యార్డును వెంటనే తొలగించాలని సీపీఎం మండల కమిటీ డిమాండ్ చేసింది. డంపింగ్ యార్డు కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, యార్డును అక్కడి నుంచి తొలగించే వరకు పోరాటం కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో ఆయా కాలనీల ప్రజలతో కలిసి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, ఉపసర్పంచ్ కాపుల కృష్ణార్జునరావులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజలు స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్న అనంతరం జనావాసాలకు సమీపంలో అనాలోచితంగా డంపింగ్ యార్డును ఏర్పాటు చేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. డంపింగ్ యార్డు నుంచి వెలువడుతున్న దుర్వాసన, పొగతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, ఇప్పటికే పలువురు ఆస్పత్రుల పాలయ్యారని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని డంపింగ్ యార్డును మరో సురక్షిత ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

సీపీఎం నాయకుల వినతిపై సర్పంచ్, ఉపసర్పంచ్ సానుకూలంగా స్పందిస్తూ, త్వరలో పాలకవర్గ సమావేశంలో సమస్యపై తీర్మానం చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే హామీలకే పరిమితం కాకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సీపీఎం నాయకులు కోరారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ముదరాజ్‌కు వినతిపత్రం అందజేసి డంపింగ్ యార్డు వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు, వార్డు సభ్యులు పొడుపుకంటి సమ్మక్క, కట్ట స్పందన, మండల కమిటీ సభ్యులు బందెల చంటి, దొడ్డి హరి నాగవర్మ, భీమగోని నవీన్, షారోని, శ్యామల చంద్రం, పామారు లక్ష్మి, కొమరం లక్ష్మి, సునీత, గోపాలం, పొగాకు పుల్లయ్య, మడకం రవి, సూరమ్మ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రహదారి బాగు చేయమంటే అధ్వానంగా మార్చారు.



**కారేపల్లి సెప్టెంబర్ 11 మీ వార్త ప్రతినిధి:** కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలిక ఊడిన చందంలా రహదారి అధ్వానంగా ఉంది బాగు చేయండి అని కాలనీవాసులు అడిగితే రహదారిపై మరం కుప్పలు పోసి దారిలో మట్టి దిబ్బలు వేసిచేతులు దులుపుకున్న వైనం సింగరేణి మండలం గాంధీపురం డబల్ బెడ్ రూమ్ కాలనీలో చోటుచేసుకుంది. కాలనీలో అంతర్గత రహదారులు పరిస్థితి అధ్వానంగా ఉండి బురదమయంగా మారుతున్నాయి. దీంతో కాలనీ వాసులు దారి బాగు చేయాలని పంచాయతీ కార్యదర్శినికోరారు. దారి  బాగు కోసం ట్రాక్టర్ తో మట్టిని దిబ్బలా పోసి వదిలివేశారు. ఆ దారివెంట వాహనాలే కాక నడవటానికి సైతం ఇబ్బందులు పడుతున్నట్లుకాలనీ వాసి గోసుల పుల్లారావు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.  గ్రామపంచాయతీ కార్యదర్శికి చెప్పిన పట్టించుకోవటం లేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా దారిపై పోసిన మట్టిని చదును చేసి రాక పోకలకు ఇబ్బందులులేకుండా చూడాలనిలేదంటే ఉన్నతాధికారులను పిర్యాదు చేయటం తప్ప వేరే దారి లేదని కాలనీవాసులు అంటున్నారు.

## రైతులు పంట నమోదు తప్పక చేయించుకోవాలి

**పొలాల వద్ద అందుబాటులో ఉండి సరైన వివరాలు అందించాలి**




**చేవెళ్ల  :-** ప్రభుత్వం నియమించిన పంట నమోదు సిబ్బంది గ్రామాల్లో రైతుల పొలాలను సందర్శించి, రైతులు సాగు చేసిన పంట, సర్వే నంబర్‌తో పాటు ఇతర వివరాలను నమోదు చేయనున్నట్లు టంగుటూరు గ్రామ వాలంటీర్ కోడి విష్ణు తెలిపారు. పంట నమోదు వివరాల ఆధారంగానే ప్రభుత్వం పంట ఉత్పత్తులను కొనుగోలు చేయనున్నందున రైతులు నమోదు ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పంట నమోదు సిబ్బంది తమ గ్రామానికి వచ్చిన సమయంలో రైతులు తమ పొలాల వద్ద అందుబాటులో ఉండి, సాగు చేసిన పంటకు సంబంధించిన సరైన వివరాలను తెలియజేసి పంట నమోదు చేయించుకోవాలని కోరారు. పంట వివరాల నమోదులో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు టంగుటూరు గ్రామ వాలంటీర్ కోడి విష్ణు -- 9553009613ను సంప్రదించవచ్చు.

## బిజినెస్

# మార్చి నాటికి బ్యారియర్లు లేని టోల్‌బూత్‌లు

ముంబయి: ఫాస్టాగ్ కారణంగా టోల్‌ప్లాజాల వద్ద వేచి చూసే సమయం గణనీయంగా తగ్గిందని, వచ్చే ఏడాది నుంచి అసలు ఆగే అవసరమే ఉండదంటున్నారు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ 2027 మార్చి కల్లా బ్యారియర్లు లేని టోల్‌బూత్‌లు అందుబాటులోకి రానున్నాయని వెల్లడించారు. ఈ మేరకు ముబయిలో నిర్వహించిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2026లో ఆయన మాట్లాడారు. దీనివల్ల ప్రభుత్వ ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. టోల్‌బూత్‌ల వద్ద ఒకప్పుడు సగటున 12 నిమిషాలు వేచి ఉండాల్సి వచ్చేదని గడ్కరీ అన్నారు. కొన్ని సందర్భాల్లో 30 నిమిషాలు కూడా పట్టేదన్నారు. ఫాస్టాగ్ కారణంగా ఈ సమయం 80-90 శాతం తగ్గిందని తెలిపారు. బ్యారియర్లు లేని టోల్‌బూత్‌ల వల్ల ఆ సమయం ఇంకా తగ్గుముఖం పడుతుందని మంత్రి వివరించారు. దీనివల్ల సమయం ఆదా కావడంతో పాటు ఏటా రూ.10వేల కోట్లు ఆదాయం అదనంగా ప్రభుత్వానికి సమకూరుతుందన్నారు. వార్షికంగా సుమారు రూ.5,250 కోట్ల మేర ఇంధనం కూడా ఆదా అవుతుందని చెప్పారు.



బ్యారియర్లు లేని టోల్‌బూత్‌లకు సంబంధించి పైలట్ ప్రాజెక్ట్ కొనసాగుతోందని గడ్కరీ తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి 70 శాతం టోల్‌బూత్‌ల వద్ద అడ్డంకులు తొలగనున్నాయని తెలిపారు. వచ్చే ఏడాది మార్చికల్లా నూరు శాతం పూర్తవుతుందన్నారు. ప్రతిపాదిత విధానంలో మానవ ప్రమేయం లేకుండానే టోల్ వసూలు సాధ్యం కానుందని చెప్పారు. ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ూచీ=) సాంకేతికతను ఖీూఉఝస్త్ర ఆధారిత ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్‌తో అనుసంధానించడం ద్వారా టోల్ చెల్లించడానికి వాహనం ఆగకుండానే ఫీజు వసూలు పూర్తవుతుందని వివరించారు.

## పోకో నుంచి ఎక్స్8 సిరీస్ ఫోన్లు విడుదల.. ప్రారంభమైన సేల్.. ధర, ఫీచర్లు ఇవే



పోకో సంస్థ నుంచి ఎక్స్8 సిరీస్‌లో రెండు ఫోన్లు భారత మార్కెట్లోకి విడుదలయ్యాయి. శుక్రవారం నుంచే సేల్‌కు అందుబాటులోకి వచ్చింది. మీడియం రేంజ్ బడ్జెట్‌లో వచ్చిన పవర్‌ఫుల్ ఫోన్లు ఇవి. పవర్‌ఫుల్ బ్యాటరీ, 1.5కే డిస్‌ప్లే వంటి ఫీచర్లున్నాయి. వివిధ కార్డులపై డిస్కౌంట్‌తోపాటు ఎక్స్ఛేంజ్ ఆఫర్లు వర్తిస్తాయి. ఫ్లిప్‌కార్ట్‌తోపాటు షావోమీ సైట్ నుంచి ఫోన్లు కొనుగోలు చేయవచ్చు. ఈ ఫోన్లలోని ఫీచర్లివి.

పోకో ఎక్స్8

6.83 అంగుళాల అమోలెడ్ 1.5కే డిస్‌ప్లే, 120 హెర్జ్ రిఫ్రెష్‌రేట్, కార్నింగ్ గొరిల్లా గ్లాస్, 3,500 నిట్స్ పీక్‌బ్రైట్‌నెస్, వెట్ టచ్ టెక్నాలజీ, డాల్బీ అట్మాస్ ఆడియో స్పీకర్, 8340 ఎంఏహెచ్ బ్యాటరీ, 67 వాట్స్ హైపర్ చార్జ్, 22.5 వాట్స్ వైర్డ్ రివర్స్ ఛార్జింగ్ టెక్నాలజీ, స్నాప్‌డ్రాగన్ 6ఎస్ జనరేషన్ 4 ప్రాసెసర్, ఎన్‌ఎఫ్‌సీ, ఇన్ స్క్రీన్ ఫింగర్‌ప్రింట్ సెన్సర్, ఆండ్రాయిడ్ 16 బేస్డ్ హైపర్ ఓఎస్3, ఐపీ 68, ఐపీ 69 రేటింగ్, 50 ఎంపీ మెయిన్ కెమెరాం2ఎంపీ డెప్త్ కెమెరా, 16 ఎంపీ సెల్ఫీ కెమెరా, 6జీబీం128జీబీ, 8జీబీం256జీబీ, 12జీబీం256జీబీ వంటి ఫీచర్లున్నాయి. బ్లాక్, వైట్, ఆరెంజ్ కలర్స్‌లో లభ్యం. ధరలు రూ.29,999 నుంచి ప్రారంభం.

పోకో ఎక్స్8 పవర్

6.83 అంగుళాల ఫుల్ హెచ్‌డీం అమోలెడ్ డిస్‌ప్లే, 1.5 కే డిస్‌ప్లే, 120 హెర్జ్ రిఫ్రెష్‌రేట్, కార్నింగ్ గొరిల్లా గ్లాస్, 3,500 నిట్స్ పీక్‌బ్రైట్‌నెస్, వెట్ టచ్ టెక్నాలజీ, డాల్బీ అట్మాస్ ఆడియో స్పీకర్, 10000 ఎంఏహెచ్ బ్యాటరీ, 100 వాట్స్ హైపర్ చార్జ్, 27 వాట్స్ వైర్డ్ రివర్స్ ఛార్జింగ్ టెక్నాలజీ, స్నాప్‌డ్రాగన్ 6ఎస్ జనరేషన్ 4 ప్రాసెసర్, ఎన్‌ఎఫ్‌సీ, ఇన్ స్క్రీన్ ఫింగర్‌ప్రింట్ సెన్సర్, ఆండ్రాయిడ్ 16 బేస్డ్ హైపర్ ఓఎస్3, ఐపీ 68, ఐపీ 69 రేటింగ్, 50 ఎంపీ మెయిన్ కెమెరాం8ఎంపీ అల్ట్రా వైట్ కెమెరా, 32 ఎంపీ సెల్ఫీ కెమెరా, 8జీబీం128జీబీ, 8జీబీం256జీబీ వంటి ఫీచర్లున్నాయి. బ్లాక్, యెల్లో కలర్స్‌లో లభ్యం. ధరలు రూ.35,999, రూ.38,999.

## కనిష్ఠాల నుంచి 620 పాయింట్లు కోలుకున్నా నష్టాలు తప్పలే




**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాలతో ముగిశాయి. ఉదయం భారీ నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో కోలుకున్నాయి. ముఖ్యంగా ఐటీ, ఎఫ్ఎంసీజీ, బ్యాంక్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో భారీగా రికవరీ అయ్యాయి. సెన్సెక్స్ దాదాపు 620 పాయింట్ల మేర కోలుకుంది. మళ్లీ ఆఖర్లో స్వల్ప నష్టాల్లోకి జారుకున్నాయి. ఆసియా మార్కెట్‌లు దాదాపు నష్టాల్లోనే ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 74,309.16 (క్రితం ముగింపు 74,902.59) వద్ద భారీ నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 74,160.16 వద్ద కనిష్ఠాన్ని తాకింది. కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో మధ్యాహ్నం తర్వాత సూచీ నష్టాలను భర్తీ చేసింది. చివరికి 120.83 పాయింట్ల నష్టంతో 74,781.76 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 79.70 పాయింట్ల నష్టంతో 23,398 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.57గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, రిలయన్స్, సన్‌ఫార్మా, బజాజ్ ఫైనాన్స్, ఎన్టీపీసీ షేర్లు నష్టపోయాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎటర్నల్, ఇన్ఫోసిస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 103 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4347 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## యాపిల్ రేట్ల దెబ్బకు.. ఐఫోన్ల విక్రయాలు తగ్గొచ్చు..!



యాపిల్ తన కొత్త మోడల్ 'ఐఫోన్ 18'ను విడుదల చేసిన వెంటనే భారత్‌లో పాత ఐఫోన్ల ధరలు భారీగా పెంచేసింది. మరోవైపు, కొత్తగా విడుదల చేసిన ఫోల్డబుల్ ఫోన్‌తో పాటు ఐఫోన్ 18 శ్రేణి ధరలు కూడా విపరీతంగా ఉన్నాయి. దీనిపై ఇప్పటికే నెట్టింట సెటైర్లు పేలుతున్నాయి. అయితే, ఈ ధరల ప్రభావం దేశీయంగా ఐఫోన్ విక్రయాలపై ప్రతికూల ప్రభావం చూపొచ్చని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. 2026 క్యాలెండర్ సంవత్సరంలో భారత్‌లో ఐఫోన్ విక్రయాలు (×జూష్ట్రశీఅవ ఝశ్రీవం) కాస్త తగ్గే అవకాశం ఉందని మార్కెట్ రీసెర్చర్స్ ఐడీసీ ఇండియా, కౌంటర్‌పాయింట్ అంచనా వేశాయి. దేశీయంగా ఈ విక్రయాల్లో తొలిసారి క్షీణత నమోదవ్వొచ్చని పేర్కొన్నాయి. అయితే, అమ్మకాల విలువ పరంగా చూస్తే మాత్రం.. 6-7శాతం వృద్ధి ఉండొచ్చని అంచనా వేశాయి. మరోవైపు, ఐఫోన్ల ధరల పెంపు వల్ల గ్రే మార్కెట్ విక్రయాలు, వ్యక్తిగత దిగుమతులు పెరిగే అవకాశం ఉందని ఆల్ ఇండియా మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. దీనివల్ల రిటైల్ మార్కెట్ దెబ్బతిని, వ్యాపారులు నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొంది. యాపిల్ కొత్తగా విడుదల చేసిన ఐఫోన్ 18 శ్రేణి ధర రూ.1,64,900 నుంచి మొదలైన సంగతి తెలిసిందే. మడతపెట్టే ఐఫోన్ డ్యూయో ప్రారంభ ధర రూ.2,99,900గా ఉంది. ఇక, ఐఫోన్ 17, ఐఫోన్ ఎయిర్, ఐఫోన్ 16 ధరలను కూడా యాపిల్ భారీగా పెంచేసింది. ఇతర దేశాల మార్కెట్లతో పోలిస్తే భారత్‌లో వీటి ధరలు దాదాపు 10-15శాతం అధికంగా ఉండటం గమనార్హం.

# ఆసియా కప్ ఫైనల్లో శ్రీలంక

దుబాయ్: మహిళల ఆసియా కప్ టి20 టోర్నీలో శ్రీలంక జట్టు ఫైనల్లోకి అడుగు పెట్టింది. శుక్రవారం జరిగిన రెండో సెమీఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ శ్రీలంక నాలుగు వికెట్ల తేడాతో పాకిస్తాన్‌ను ఓడించింది. ముందుగా పాకిస్తాన్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 130 పరుగులు చేసింది. కెప్టెన్ సనా ఫాతిమా (36 బంతుల్లో 47 నాటౌట్; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) టాప్ స్కోరర్‌గా నిలిచింది. అనంతరం శ్రీలంక 18.4 ఓవర్లలో 6 వికెట్లకు 134 పరుగులు చేసి విజయాన్నందుకుంది. హర్షిత సమరవిక్రమ (31 బంతుల్లో 36; 2 ఫోర్లు), కవీషా దిల్హారి (33 బంతుల్లో 33; 4 ఫోర్లు) జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సనా ఫాతిమా 38 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టింది. రేపు జరిగే ఫైనల్ మ్యాచ్‌లో భారత మహిళలతో శ్రీలంక తలపడుతుంది. 2024లో జరిగిన గత ఆసియా కప్ ఫైనల్లో భారత్‌ను 8 వికెట్లతో ఓడించి శ్రీలంక విజేతగా నిలిచింది.




## సంబరాలే కాదు.. మా సత్తా చూపిస్తాం

### భారత్‌తో మ్యాచ్‌పై జపాన్ కెప్టెన్

ఇంటర్నెట్ డెస్క్: సెప్టెంబర్ 22.. జపాన్ క్రికెట్ అభిమానులకు గుర్తుండిపోయే రోజు. టీమ్ఇండియాతో జపాన్ తొలిసారి టీ20 మ్యాచ్‌ను ఆడనుంది. బేస్‌బాల్‌ను ఎక్కువగా ఇష్టపడే జపాన్‌లో క్రికెట్ విస్తరణతో పాటు.. భారత్-జపాన్ ద్వైపాక్షిక సంబంధాల 75వ వార్షికోత్సవాలకు సూచికగా ఈ మ్యాచ్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే టికెట్లన్నీ సేల్ అయిపోయినట్లు జపాన్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఇక ఆసియా గేమ్స్ (ూంఝఅ +ఝఎవం 2026) కూడా జపాన్‌లోనే జరగనున్న సంగతి తెలిసిందే. తాజాగా పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో జపాన్ కెప్టెన్ కెండెల్ కడోవాకి ఫ్లెమింగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. "ఈ మ్యాచ్ కోసం మేం చాలా ఉత్సాహంగా ఎదురు చూస్తున్నాం. జపాన్‌లో పెద్ద ఎత్తున క్రికెట్ వృద్ధికి ఉపయోగపడుతుందని భావిస్తున్నా. అఫ్గానిస్థాన్, నేపాల్ వంటి జట్లు ఇక్కడికి వస్తున్నాయి. రెండేళ్ల క్రితం వరకూ ఈ జట్లతో మ్యాచులను నిర్వహించడమూ కష్టమని భావించేవాళ్లం. కానీ, ఇప్పుడు భారత్ (ఎఝఎ ×అఎఝ) వంటి పెద్ద టీమ్‌కు ఆతిథ్యం ఇవ్వబోతున్నాం. కేవలం ఆ సందర్భాన్ని ఆస్వాదించడానికి మాత్రమే కాదు.. ఓ జట్టుగా మేం ఏం చేయగలమో నిరూపించుకోవడమే మా ముందున్న లక్ష్యం. అన్ని విభాగాల్లోనూ భారత్ అత్యుత్తమైన టీమ్. ప్రపంచ స్థాయి ఆటగాళ్లతో ప్రత్యక్షంగా ఆడటం గొప్ప అనుభూతిని




ఇస్తుందనడంలో సందేహం లేదు. ఐసీసీ పూర్తి సభ్య దేశాలతో పోటీపడటమనేది సుదీర్ఘ చరిత్రలో మొదటి అడుగు అవుతుందని ఆశిస్తున్నా" అని కెండెల్ (ఞఝజూఖఅ ఝజ్ఖఅఅ) తెలిపాడు.

## స్పోర్ట్స్

## శతక్కొట్టిన కానర్.. సౌతాఫ్రికాదే సిరీస్



నమీబియాతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను పర్యాటక సౌతాఫ్రికా మరో మ్యాచ్ మిగిలుండగానే కైవసం చేసుకుంది. తొలి వన్డేలో భారీ విజయం (99 పరుగుల తేడాతో) సాధించిన ప్రొటీస్ జట్టు.. ఇవాళ జరిగిన రెండో వన్డేలో అంతకంటే భారీ విజయం (157 పరుగుల తేడాతో) సాధించి సిరీస్‌ను సొంతం చేసుకుంది. విండ్‌హోక్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా 9 వికెట్ల నష్టానికి 335 పరుగులు చేసింది. ఓపెనర్ కానర్ ఎస్టర్‌హుయిజెన్ సూపర్ శతకం (110 బంతుల్లో 119; 8 ఫోర్లు, 6 సిక్సర్లు)తో చెలరేగగా.. వన్‌డౌన్ బ్యాటర్ టోనీ డి జోర్జి (79) అర్ధ సెంచరీతో రాణించాడు. నమీబియా బౌలర్లలో జాక్ బ్రసెల్ 4 వికెట్లతో రాణించాడు. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో నమీబియా ఆదిలోనే చేతులెత్తేసింది. ఒక్క పరుగుకే 3 వికెట్లు కోల్పోయిన ఆ జట్టు.. 59 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి ఆదిలోనే ఓటమి ఖరారు చేసుకుంది. ఈ దశలో కెప్టెన్ గెర్హార్డ్ ఎరాస్మస్ (68) కాసేపు ప్రతిఘటించాడు. 136 పరుగుల వద్ద అతడు కూడా ఔట్ కావడంతో నమీబియా ఓటమి లాంఛనమైంది. చివరికి ఆ జట్టు 41.5 ఓవర్లలో 178 పరుగులకు ఆలౌటైంది. సౌతాఫ్రికా బౌలర్లలో డి జన్సెన్ 4 వికెట్లతో సత్తా చాటగా.. ఈథన్ బాష్ 3, మొకేనా, జేసన్ స్మిత్ తలో వికెట్ పడగొట్టారు. ఈ సిరీస్‌లోని నామమాత్రపు చివరి వన్డే సెప్టెంబర్ 13న జరగనుంది.